# తెలంగాణ ప్రభుత్వం

# నల్లగొండ జిల్లా

**ఇ/1001 /బి.పి/2021, నోటిఫికేషన్ నెం. 1/2021 దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల ప్రకటన 2021-22**

**వివిధ రకముల కోసం కేటాయించబడిన** వివిధ శాఖలలోని **దివ్యాంగుల** బ్యాక్‌లాగ్ **ఖాళీలు నియమకానికి** బ్యాక్‌లాగ్ పోస్టులకై ధరఖాస్తులు అహ్వానించడమైనది. **ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 15 రోజులలోగా అర్హులైన ఉమ్మడి నల్లగొండ జిల్లా వివిధ దివ్యాంగుల అభ్యర్ధుల నుండి ధరఖాస్తులు కోరబడుచున్నవి.**

1) అభ్యర్ధి వయస్సు తేది: 01-07-2021 నాటికి 18 సంవత్సరముల పైబడి 44 సంవత్సరములు లోపు ఉండవలెయును.

2) వైద్య ధృవీకరణ పత్రము **(సదరం)** జిల్లా మెడికల్ బోర్డు వారిచే జారీ చేయబడి ఉండవలెయును.

3) ఒకే అభ్యర్ధి ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు ధరఖాస్తు చేయదలచిన ప్రతి పోస్టునకు విడివిడిగా ధరఖాస్తు చేసుకోవలెను.

4) అభ్యర్ధి బయోడేటాతో పాటు తప్పని సరిగా వైద్య ధృవీకరణ పత్రము **(సదరం)**, విధ్యార్హత ధృవీకరణ పత్రాలు, స్థిర నివాస ధృవీకరణ (నెటివిటి) (అంధులు, బధిరులు తమ స్వంత జిల్లాలో చదవనిచో వారి తల్లిదండ్రుల స్థిర నివాస ధృవీకరణ పత్రం తప్పని సరిగా జత చేయవలెను.) మొదలగు వాటి జిరాక్స్ ప్రతులపై గెజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి ధరఖాస్తుతో పాటు జత పరచవలెయును.

5) అసంపూర్తిగా ఉన్న ధరఖాస్తులు తిరస్కరించబడును. అట్టి ధరఖాస్తులపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు చేయబడవు.

6) G.O.Ms.No. 31, WDCW (DW) Department తేదీ 01-12-2009 ప్రకారం ఏర్పాటు చేయబడిన జిల్లా మెడికల్ బోర్డుచే (సదరం) జారీ చేయబడి దృవీకరణ పత్రంను దరఖాస్తుతో పాటు జతపరచాలి.

7) 4 నుండి 10 తరగతి వరకు (స్టడీ) బోనఫైడ్స్ సర్టిఫికేట్ జత చేయాలి మరియు సంబందిత తహసిల్దరుచే పొందిన నివాస దృవీకరణ పత్రము జత చేయాలి. ఇట్టి ఉద్యోగాలకు **ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన** స్థానిక అభ్యర్థులు మాత్రమే ధరఖాస్తు చేసుకొనుటకు అర్హులు.

8) పూర్తి చేసిన బయోడేటా ఫారంను అవసరమగు ధృవప్రతాల ప్రతులతో పాటు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటో అతికించి **జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు దివ్యాంగుల మరియు వయో వృద్దుల సంక్షేమ శాఖ, సంక్షేమ భవనము, కల్లెక్టరేట్ కాంప్లెక్స్**, నల్లగొండ – 508001 నకు కవర్‌పై **దివ్యాంగుల** బ్యాక్‌లాగు పోస్టుకై ధరఖాస్తు అని వ్రాయవలెను. రిజిస్టర్ పోస్టు ద్వారా గాని, వ్యక్తి గతంగా కాని తేది : 27- 01 -2022 సాయంత్రం 5.00 గం. లోగా అందేలాగ పంపవలెయును ( ప్రకటన వెలుబడిన తేది నుండి 15రోజుల లోపల మాత్రమే ధరఖాస్తులు స్వీకరించబడును.) గడువు ముగిసిన తదుపరి సమర్పించబడే ఎలాంటి ధరఖాస్తులు, ధృవపత్రములు స్వీకరించబడవు.ఎలాంటి పత్రాలు జతపరచడానికి అనుమతించబడదు.

9) అభ్యర్ధి చిరునామా మార్పులో గాని లేదా తపాలా శాఖ వారి ఆలస్యమునకు గాని శాఖాపరంగా ఎటువంటి బాధ్యత వహించబడదు.

10) ఏ కారణము తెలుపకుండానే పై తెల్పిన పోస్టుల భర్తీ ప్రక్రియను నిలుపుదల చేయుటకు లేదా రద్దు చేయుటకు సర్వ అధికారములు జిల్లా కలెక్టర్, నల్లగొండ వారికి కలవు.

11) పై తెల్పిన పోస్టులు సందర్భానుసారంగా లభ్యతను బట్టి పెరగవచ్చును లేదా తగ్గవచ్చును.

12) **ప్రత్యేక పాఠశాల లో చదివిన అంధులు, బధిరులు లోకల్ అభ్యర్థిత్వ విషయములో** ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 104, **జి.ఎ.డి శాఖ తేదీ: 24.03.2000 మినహాయింపు వర్తించును. పై నిబంధనల క్రింద లోకల్ అభ్యర్దిత్వం క్లెమ్ చేసే అంధులు, బధిరులు స్టడీ సర్టిఫికేట్లు మరియు వారి యొక్క తల్లి దండ్రుల నివాస ధృవపత్రాలు జతపర్చవలెను. లేనిచో నాన్ లోకల్ అభ్యర్ధిగా పరిగణించబడుదురు.**

13) ఇది వరకు ప్రభుత్వ ఉద్యోగులైన అభ్యర్దులు ఈ ప్రకటన ననుసరించి ధరఖాస్తు చేసుకొనదలిచినచో వారి పై అధికారి యొక్క అనుమతి పత్రముతో మాత్రమే ధరఖాస్తు చేసుకొనవలెను. లేని యెడల ధరఖాస్తు తిరస్కరించబడును.

14) ప్రకటనలో పేర్కొనిన ఉద్యోగములకు సూచించిన విద్యార్హతలకు సంబంధించిన ఉత్తీర్ణత మార్కులు జాబితాను (మెమో) తప్పక జతపరచవలెను

15) **బయోడేటా ధరఖాస్తు నమూనా:-** " దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగాల నియామకాలు 2021-22" అనే హెడ్డింగ్‌తో కుడి వైపు పై భాగాన చివర పాస్‌పోర్టు సైజు ఫోటో అతికించి, ధరఖాస్తు చేయు ఉద్యోగం పేరు ఎడమ వైపు భాగాన తెలుపుతూ 1) అభ్యర్ధి పూర్తి పేరు. 2) తండ్రి పేరు. 3) పూర్తి చిరునామా (పిన్‌కోడ్‌తో సహా). 4) ఏ విధమైన **దివ్యాంగులు** (%తో సహా).

5) పుట్టిన తేది. 6) వయస్సు.(01-07-2021 నాటికి 18 సంవత్సరముల పైబడి **మరియు** 44 సంవత్సరములు లోపు ఉండవలయును).

7) విద్యార్హతలు: (ఏ) ధరఖాస్తు చేసుకొన్న ఉద్యోగానికి సంబందించిన అర్హత మార్కులు తప్పని సరి.(బి) సాంకేతిక విద్యార్హతలు. 8) కులము 9) ఫోన్ నెం/సెల్ నెం. 10) స్వస్థలము, మండలం (అ) స్వంత జిల్లా. (బి) 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివిన వివరాలు : విద్యా సంవత్సరము, పాఠశాల పేరు మరియు చిరునామ, తరగతి. 11) ఆధార్ కార్డు 12.ఇతర వివరాలు. 13) పైన పేర్కొనబడిన వివరములు అన్నియు నాకు తెలిసినంత వరకు యదార్ధతమైనవి. వీటిలో ఎమైనా అసత్యమని తేలినచో మీచే గైకొనబడు ఎలాంటి చర్యకైన బాధ్యత వహించెదను. 14) అభ్యర్ధి సంతకం కుడివైపు క్రింది భాగమున.

**గమనిక :** 1) దరఖాస్తు ఫారంను సంబంధిత ధృవపత్రములను జతపర్చినేరుగా కాని పోస్టు ద్వారా కాని **జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు దివ్యాంగుల మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, సంక్షేమ భవనము, కల్లెక్టరేట్ కాంప్లెక్స్, నల్లగొండ** కార్యాలయమునకు **చివరితేది.** 12/01/202 **నుండి** 27/01/2022 సా॥.5-00లోగా పంపించాలి.

## Table- A గ్రూప్-4 ఉద్యోగాలు : 09

| క్రమ సంఖ్య | పోస్టుల వివరములు | విధ్యార్హత | అంధులు | బధిరులు | శారీరక దివ్యాంగులు |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 01. | టైపిస్టు | 1. గుర్తింపు పొందిన యునివర్సిటి నుండి ఎదైన డిగ్రీలో ఉత్తీర్ణత **మరియు** కంప్యూటర్ ఆఫీస్ అటోమేషన్ మరియు సంబంధిత వినియమ నైపుణ్యము / ఏం.ఎస్. ఆఫీస్ సర్టిపికేట్ **మరియు**<br><br>2. టైపు రైటింగ్ తెలుగు నందు ప్రభుత్వ స్టాండర్డ్ కీ బోర్డ్ హైయర్ గ్రేడ్ నందు ఉత్తీర్ణత తెలుగు హైయ్యర్ గ్రేడ్ నందు ఉత్తీర్ణులైన అభ్యర్దులు లభ్యము కానప్పుడు టైపు రైటింగ్ తెలుగు లోయర్ నందు ఉత్తీర్ణత పొందిన అభ్యర్దులు<br><br>3. తెలుగు టైపు రైటింగ్ నందు ఉత్తీర్ణులైన అభ్యర్దులు లభ్యము కానప్పుడు ఇంగ్లీష్ టైపు రైటింగ్ నందు హైయ్యర్/ లోయర్ అభ్యర్దులు పరిగణలోనికి తీసుకొనబడును. కాని వారి ప్రొబెషన్ కాలము పూర్తి అయ్యేలొగా తెలుగు టైపు రైటింగ్ నందు హైయ్యర్ / లోయర్ నందు ఉత్తీర్ణత సాధించ వలెను. | 2 (మహిళ) | 1 (జనరల్) | 00 |
| 02. | జూనియర్ అక్కౌంట్ | గుర్తింపు పొందిన యునివర్సిటి నుండి ఎదైన డిగ్రీలో ఉత్తీర్ణత **మరియు** కంప్యూటర్ ఆఫీస్ అటోమేషన్ మరియు సంబంధిత వినియమ నైపుణ్యము / ఏం.ఎస్. ఆఫీస్ సర్టిపికేట్ | - | - | 03 |
| 03 | జూనియర్ అసిస్టెంట్ | గుర్తింపు పొందిన యునివర్సిటి నుండి ఎదైన డిగ్రీలో ఉత్తీర్ణత **మరియు** కంప్యూటర్ ఆఫీస్ అటోమేషన్ మరియు సంబంధిత వినియమ నైపుణ్యము / ఏం.ఎస్. ఆఫీస్ సర్టిపికేట్ | 1 (మహిళ) | 1 (జనరల్) | 1 (జనరల్) |
| | | **మొత్తము** | **03** | **02** | **04** |

**Table- B క్లాస్-4 ఉద్యోగాలు : 19**

| క్రమ సంఖ్య | పోస్టుల వివరములు | విద్యార్హత | అంధులు | బధిరులు | శారీరక దివ్యాంగులు |
|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) |
| 01 | ఆఫీస్ సుబార్డినేట్ | 7వ తరగతి ఉత్తీర్ణత | 2(మహిళ) | – | 3 (జనరల్) |
| 02 | డార్క్ రూం అసిస్టెంట్ | 1) 10వ తరగతి ఉత్తీర్ణత లేదా టి.ఎస్. గుర్తింపు పొందిన తత్సమాన విద్యా అర్హత మరియు 2) గుర్తింపు కలిగియున్న ఇన్సిట్యూట్ నందు డార్క్ రూం అసిస్టెంట్ ట్రైనింగ్ కోర్సు పూర్తి చేసి ఉండవలేయును, సి.ఆర్.ఏ సర్టిఫికేట్ జతపర్చవలేయును. | 1 (మహిళా) | | |
| 03 | కామటి | 5వ తరగతి ఉత్తీర్ణత | | 1 (మహిళా) | 2 (జనరల్) |
| 04 | వాచ్ మన్ | 5వ తరగతి ఉత్తీర్ణత | | | 1 (జనరల్) |
| 05 | వంట మనిషి | 5వ తరగతి ఉత్తీర్ణత | 1(జనరల్) | | |
| 06 | పబ్లిక్ హెల్త్ వర్కర్ | 5వ తరగతి ఉత్తీర్ణత | 2 (మహిళా) | 2 (జనరల్) | 2 (జనరల్) |
| 07 | వాటర్ సప్లయ్ వర్కర్ | 5వ తరగతి ఉత్తీర్ణత | 1 (మహిళా) | - | 1(జనరల్) |
| **మొత్తము** | | | **07** | **03** | **9** |

## ఎంపిక విధానము

A Table క్రమ సంఖ్య 01, 02 మరియు లో పెర్కొన్న ఉద్యోగాలు అవసరమైన తగిన విద్యార్హతలో మెరిట్ ప్రక్రమము ఎంపిక చేయబడును/ఎంపిక నాటికి అమలులో వున్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము మరియు మెరిట్ అభ్యర్ధులకు ఆఫీస్ ఆటోమేషన్‌లో పరిక్ష నిర్వహించి ఆ ప్రకారముగా భర్తీ చేయబడును. **A Table క్రమ సంఖ్య 01 కి సంబంధించి అంధ (మహిళా) దివ్యాంగులు లభ్యము కానీ యెడల అంధ పురుషుల దరఖాస్తులను పరిగణలోనికి తీసుకోవడము జరుగుతుంది.**

B- Table క్రమ సంఖ్య 02 నుండి 07 వరకు పెర్కొన్న ఉద్యోగాలకు, ఉద్యోగానికి అవసరమైన/తప్పని సరి విద్యార్హత, అంగవైకల్య శాతం,ఎంప్లాయ్‌మెంటు సీనియారిటి మరియు వయస్సు ప్రాతి పదికన ఉద్యోగానికి ఎంపిక చేయబడును.

**B Table క్రమ సంఖ్య 01 గల ఉద్యోగములకు సంబంధించి అంధ మహిళా దివ్యాంగులు లభ్యము కానీ యెడల అంధ పురుషుల దరఖాస్తులను పరిగణలోనికి తీసుకోవడము జరుగుతుంది.**

**గమనిక :- పూర్తి వివరములకు nalgonda.nic.in వెబ్ సైట్ ను చూడగలరు.**

సం/-

కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్

నల్లగొండ జిల్లా

# దివ్యాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాల నియామకాలు 2022

## ధరఖాస్తు

దరఖాస్తు చేయు ఉద్యోగము పేరు

అంగవైకల్య క్యాటగిరి

1) అభ్యర్థి పూర్తి పేరు :

2) తండ్రి పేరు :

3) పూర్తి చిరునామా :
(పిన్ కోడ్‌తో సహా)

4) ఏ విధమైన వికలాంగులు (% తో సహా) :

| VH | HH | OH | % |
|---|---|---|---|

5) పుట్టిన తేది :

6) వయస్సు (01-07-2021నాటికి) :

7) విద్యార్హతలు :

| మొత్తం మార్కులు | సాధించిన మార్కులు | మార్కులు శాతము |
|---|---|---|

(ఎ) (ధరఖాస్తు చేసుకొన్న ఉద్యోగానికి సంబదించిన అర్హత మార్కులు మాత్రమే)

(బి) సాంకేతిక విద్యార్హతలు :

8) కులము :

9) ఫోన్ నెం. / సెల్ నెం. :

10) నెటివిటి :అ) స్వంత జిల్లా :

ఆ) 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివిన వివరాలు. :

| విద్యా సంవత్సరం. | పాఠశాల పేరు మరియు చిరునామ | తరగతి |
|---|---|---|

11) ఇతరములు :

12) పైన పేర్కొనబడిన వివరములు అన్నియు నాకు తెలిసినంత వరకు యదార్ధతమైనవి. వీటిలో ఎమైనా అసత్యమని తేలినచో మీచే గైకొనబడు ఎలాంటి చర్యకైన బాధ్యత వహించెదను.

**అభ్యర్థి సంతకము**

జతపరిచిన ధృవ పత్రములు

(సూచనలకై త్రిప్పి చూడుము)

**సూచనలు :-**

1) అభ్యర్థి వయస్సు తేది: 01-07-2021 నాటికి 18 సంవత్సరముల పైబడి 44 సంవత్సరములు లోపు ఉండవలెయును.

2) వైద్య ధృవీకరణ పత్రము జిల్లా మెడికల్ బోర్డు వారిచే జారీ చేయబడి ఉండవలెయును.

3) ఒకే అభ్యర్థి ఒకటి కన్నా ఎక్కువ పోస్టులకు ధరఖాస్తు చేయదలచిన ప్రతి పోస్టునకు విడివిడిగా ధరఖాస్తు చేయవలెయును

4) అభ్యర్థి బయోడేటాతో పాటు తప్పని సరిగా వైద్య ధృవీకరణ పత్రము, విధ్యార్హత ధృవీకరణ పత్రాలు, స్థిర నివాస ధృవీకరణ (నెటివిటి) (అంధులు బధిరులు తమ స్వంత జిల్లాలో చదవనిచో వారి తల్లిదండ్రుల స్థిర నివాస ధృవీకరణ పత్రం తప్పని సరిగా జత చేయవలెను.) మొదలగు వాటి నిజ ప్రతులపై గెజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి ధరఖాస్తుతో పాటు జత పరచవలెయును.

5) అసంపూర్తి ధరఖాస్తులు తిరస్కరించబడవు. అట్టి ధరఖాస్తులపై ఎట్టువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు చేయబడవు.

6) పూర్తి చేసిన బయోడేటా ఫారంను అవసరమగు ధృవప్రతాల ప్రతులతో పాటు ఒక పాస్‌పోర్టు సైజు ఫోటో అతికించి " **జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు దివ్యాంగుల మరియు వయో వృద్దుల సంక్షేమ శాఖ, సంక్షేమ భవనము, కల్లెక్టరేట్ కాంప్లెక్స్**, నల్లగొండ - 508001నకు కవర్‌పై **దివ్యాంగుల** బ్యాక్‌లాగు పోస్టుకై ధరఖాస్తు అని వ్రాయవలెను.

రిజిస్టర్ పోస్టు ద్వారా గాని, వ్యక్తి గతంగా కాని **చివరితేది**.12/01/2022**నుండి** 27/01/2022 సాయంత్రం 5.00గం. లోగా అందేలాగ పంపవలెయును.

(ప్రకటన వెలుబడిన తేది నుండి 15రోజుల లోపల మాత్రమే ధరఖాస్తులు స్వీకరించబడును.) గడువు ముగిసిన తదుపరి సమర్పించబడే ఎలాంటి ధరఖాస్తులు, ధృవపత్రములు స్వీకరించబడవు.

7) అభ్యర్థి చిరునామా మార్పులో గాని లేదా తపాలా శాఖ వారి ఆలస్యమునకు గాని శాఖాపరంగా ఎట్టువంటి బాధ్యత వహించబడదు.

8) ఏ కారణము తెలుపకుండానే పై తెల్పిన పోస్టుల భర్తీ ప్రక్రియను నిలుపుదల చేయుటకు లేదా రద్దు చేయుటకు సర్వ అధికారములు జిల్లా కలెక్టర్, నల్లగొండ వారికి కలవు.

9) పై తెల్పిన పోస్టులు సందర్భానుసారంగా లభ్యతను బట్టి పెరగవచ్చును లేదా తగ్గవచ్చును.

10) ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 104, తేది: 24-03-2000 సాదారణ పరిపాలన (యస్.పి.ఎఫ్.-ఎ) శాఖ ప్రకారము అంధుల మరియు బధిరుల స్థానిక నివాసము నిర్ణయించబడును.